అంగన్వాడి వర్కర్స్ హెల్పర్ల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - పలమనేరు :రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి వర్కర్స్ హెల్పర్ల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏ పీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ అసోసియేషన్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సోమవారం తాసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడి నాయకత్వం నిరసన తెలిపి డిప్యూటీ తాసిల్దారు వర్మ వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐటియుసి నాయకులు ఎం.సుబ్రమణ్యం,ఏ పీ. అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు శాంతిలు మాట్లాడుతూ... అంగన్వాడి వర్కర్స్ హెల్పరుల్లు ప్రభుత్వానికి సంబంధించిన సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి ప్రజల్లో చైతన్య పరుస్తున్న అంగన్వాడీ వర్కర్లు హెల్పర్ల న్యాయమైన సమస్యలను పెండింగ్ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత శాఖఅధికారులు నిర్లక్ష్యం చేయడం తగదు అన్నారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ లకు ఫేస్ అంతటికేటేషన్ అటెండెన్స్ తీసివేయాలని సిగ్నల్ లేని ప్రదేశాల్లో చాలా సమస్య ఉందని తెలిపారు. అంగన్వాడి వర్కర్లను హెల్పర్లను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీని అమలు చేయాలని రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచి రిటైర్మెంట్ తర్వాత వేతనములో సగం పెన్షన్ సౌకర్యం కల్పించాలని అంగన్వాడీ వర్కర్లకు హెల్పర్లు ఇస్తున్న జీతం ప్రకారమే మినీ అంగన్వాడీ వర్కర్లుకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 6 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న టి ఏ డి ఏ బిల్లును మంజూరు చేయాలి. ప్రతి నెల 5వ తేదీ లోపు గౌరవ వేతనం వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ బిల్లు కరెంటు బిల్లు చెల్లించాలి. ప్రభుత్వం సరఫరా చేసిన మొబైల్ ఫోన్లు సరిగా పనిచేయకపోవడంతో వాటి స్థానంలో కొత్త మొబైల్ ఫోన్లు ఇవ్వాలి. అంగన్వాడీ కేంద్రానికి సర్వే రిజిస్టర్లు గ్రోత్అటెండెన్స్ రిజిస్టర్లు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. న్యాయమైన సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడుతున్నట్లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మంజునాథ్ బాబు,ఏ పీ అంగన్వాడీ పలమనేరు ప్రాజెక్టు యూనియన్ అధ్యక్షురాలు రాధమ్మపాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలి: ఎంపీపీ



విశాలాంధ్ర - తిరుపతి: ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని ఓజిలి మండలం ఎంపీపీ గడ్డం కరుణారెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె సోమవారం ఓజిలి సచివాలయంలో ఏర్పాటు చేసిన సచివాలయం కన్వీనర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రజలకు వాలంటరీ ద్వారా ఎన్నో సేవలందిస్తున్నారని ఆమె తెలియజేశారు. ఇంకా ఈ సేవలు వేగవంతం చేసేందుకు సచివాలయం కన్వీనర్లు, గృహ సారథుల కన్వీనర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేసి ప్రభుత్వానికి, మన ఎమ్మెల్యే సంజీవయ్యకు మంచి పేరు తేవాలన్నారు. మండల గృహ సారథుల కన్వీనర్ ఖాదర్ బాషా మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహరించాలన్నారు. పలువురు నేతలు ఖాదర్ భాషా కు శాలవా కప్పి ఘనంగా సన్మానించారు. గృహ సారథులు కన్వీనర్ ఖాదర్ బాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రవీంద్ర రాజు, కొండూరు దామోదర్ రాజు, ఇంచార్జ్ ఈవోపీఆర్డి సిరాజ్, సచివాలయం ఇబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

వాగవేడు దళితులకు పట్టాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం వాగవేడు దళితులకు సాగుభూమి పట్టాలు మంజూరు చేయాలని సీపీఐ ఏరియా నాయకులు గురవయ్య, మించల శివకుమార్ డిమా ండు చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం శ్రీకాళహస్తి తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జనమాల గురవయ్య, మించల శివకుమార్ మాట్లాడుతూ...వాగవేడు రెవిన్యూ లో సర్వే నంబర్ 1/2లో 98 ఎకరాల ప్రభుత్వ భూమి భూమిలో దళితులు సాగు చేసుకుంటున్నారన్నారు. ఈ భూమికి పట్టాలు ఇవ్వాలని ఎంతో కాలంగా దళితులు వేడుకుంటున్నప్పటికీ అధికారులు స్పందించక పోవడం బాధాకర మన్నారు. అధికారులు ఇకనైనా స్పందించి వాగవేడు లో ఉన్నటువంటి 54 కుటుంబాల దళితులకు పట్టాలు మంజూరు చేయాలని కోరారు. లేదంటే దళితులను సమీకరించి పోరాటం ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన సమైక్య ఏరియా కార్యదర్శి మల్లికార్జున, రమేష్, ఎం.రమణయ్య, కోమల, పెంచలమ్మ, రమణయ్య, వెంకయ్య, వెంకటసుబ్బయ్య, కే. శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

యువగళం సారథి నారా లోకేష్‌ను ఆశీర్వదించండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: యువగళం సారథి నారా లోకేష్ ను ఆశీర్వదించాలని తెలుగునాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఉమేష్ రావు కోరారు. శ్రీకాళహస్తిలో సోమవారం నారా లోకేష్ జన్మదినం పురస్కరించుకుని ఉమేష్ రావు ఆధ్వర్యంలో రోడ్డు పక్కన ఉండే అనాధ వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అష్టకష్టాలు అనుభవిస్తున్న ప్రజలను ఓదార్చి, వారి సమస్యలను తెలుసుకోవడానికి 'యువ గళం' పేరుతో సుదీర్ఘ పాదయాత్ర కు శ్రీకారం చుట్టిన లోకేష్ బాబుకు అందరి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఉమేష్ అనాథ వృద్ధులను ప్రార్థించాడు. ప్రస్తుత ప్రతికూల వాతావరణ ప్రభావం చేత చలి తీవ్రతను తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్న ఏ దిక్కూ లేని అనాథ వృద్ధులకు బాసటగా ఉండాలని భావించి, ఈరోజు శ్రీకాళహస్తి పట్టణ పరిధిలో గల ఇరవై ఐదు మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశామని ఉమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం తిరుపతి పార్లమెంటు కార్యదర్శి చిల్లకూరు బాలసుబ్రహ్మణ్యం, శ్రీకాళహస్తినియోజకవర్గ ఉపాధ్యక్షుడు బీమాల భాస్కర్ ముదిరాజ్, వంశీకృష్ణ, అహ్మద్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడండి

- ముక్కంటి ఆలయ అధికారులకు టీడీపీ నేతల వినతి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని తెలుగుదేశం పార్టీ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు సోమవారం ముక్కంటి ఆలయ డిప్యూటీ ఈవో ఎస్ఆర్ కృష్ణరెడ్డిని కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శ్రీకాళహస్తి పట్టణంలోని సర్వే నంబరు: 292లో 4.03ఎకరాల ఆలయ భూమి రికార్డులు తారుమారు చేసి కబ్జా చేయడానికి అధికార పార్టీ వైసీపీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఈ భూమిని కొన్ని దశాబ్దాల కిందటే దాతలు ముక్కంటి ఆలయానికి దానం చేశారన్నారు. ఆలయానికి దాతలు దానంగా ఇచ్చిన సుమారు రూ.80కోట్ల విలువ చేసే భూమిని వైసీపీ నేతలు కాజేయడానికి కుట్ర చేస్తున్నారని వారు ఆరోపించారు. ఆలయ భూమిని కబ్జా చేయడానికి రికార్డులు తారుమారు చేయాలని అధికారులపై ఒత్తిడి తెస్తున్నారన్నారు. ఆలయ అధికారులు స్పందించి ఈ భూమి పరాధీనం కాకుండా చూడాలని వారు కోరారు. ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్, ఆ పార్టీ నేతలు కాసరం రమేష్, చక్రాల ఉష, కంఠా రమేష్, సుబ్బయ్య, కయ్యూరి దిలీప్, వజ్రం కిషోర్, వెంకటేశ్వర చౌదరి, యాదిగిరి, ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు సోమవారం శ్రీకాళహస్తిలో ఘనంగా నిర్వహించారు. నారా లోకేష్ ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని వారు కోరుకున్నారు. కాగా తెలుగు యువత అధ్యక్షుడు కిట్టు అధ్వర్యంలో పెళ్లి మండపం దగ్గరా కేక్ కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. తిరుపతి పార్లమెంటు ఎస్టీ సెల్ అధ్యక్షుడు సుబ్బయ్య అధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇక తిరుపతి పార్లమెంటు మహిళా విభాగం అధ్యక్షురాలు చక్రాల ఉష ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రి వద్ద రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్, ఆ పార్టీ నేతలు చెంచయ్య నాయుడు, దశరథాచారి, రెడ్డివారి గురవారెడ్డి, కంఠా రమేష్, మిన్నల రవి, పోలూరు శ్రీనివాసులురెడ్డి, కాసరం రమేష్, వజ్రం కిషోర్, షాకీరాలీ, జిలానీ బాషా, ప్రకాశ్ నాయుడు, కృష్ణమనాయుడు, కయ్యూరి దిలీప్, కన్నావరం హరిబాబు, యాదగిరి, మణి, మునిరాజా యాదవ్, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలు ఉట్టిపడేలా అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం

-యారాసి చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర -చంద్రగిరి: గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయం భక్తి శ్రద్ధలు ఉట్టిపడేలా పునః నిర్మాణం చేస్తామని ఆలయ చైర్మన్ యారాసి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవస్థానమునకు సోమవారం ఆలయ పునర్నిర్మాణమునకు గానూ ఎంతో దాతృత్వముతో ముంగిలిపట్టుకు చెందిన శ్రీ బోయళ్ళ చిరంజీవులు నాయుడు రిటైర్డ్ టీచర్ 1,01,116/- రూపాయలు,చంద్రగిరి, రెడ్డి వీధికి చెందిన కీ.శే. యారాశి క్రిష్ణారెడ్డి జ్ఞాపకార్ధము కుమారుడు యారాశి రాజశేఖర్ రెడ్డి, - 1,00,000/- రూపాయలు,మరియు మల్లయ్యపల్లికి చెందిన గుండ్లూరు సోదరులు రు.50,121/- రూపాయలను విరాళముగా ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి,పాలకమండలి మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి పుట్టా రామకృష్ణారెడ్డి లకు అందజేశారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ఆలయ పునర్నిర్మాణమునకు గానూ ఇంకనూ భక్తుల నుంచి విరివిగా విరాళములను కోరుచున్నామని తెలిపారు.

స్వర్ణ టోల్వేస్ కార్మికుల సమావేశం

విశాలాంధ్ర -చిల్లకూరు: బూదనం గ్రామంలో సోమవారం స్వర్ణ టోల్వేస్ కార్మికులు సిపిఐ అనుబంధ సంఘం ఎఐటియుసి లో తమ హక్కులు, సమస్యల సాదనకు, పరిష్కారం కోసం చేరిక అనంతరం వారితో ఆత్మీయ సమావేశం జరిగింది. గూడూరు నియోజకవర్గ ఎఐటియుసి నాయకులు ఎంబేటి చంద్రయ్య స్వర్ణ టోల్వేస్ కార్మికులు సిపిఐ మరియు ఎఐటియుసి లో చేరడంతో హర్షం వ్యక్తం చేశారు. కార్మికులందరికీ భారత కమ్యూనిస్టు పార్టీతోపాటు , ఎఐటియుసి అండగా ఉంటుందని చెప్పారు. ఎలాంటి సమస్య వచ్చిన తాము అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సిహెచ్ ప్రభాకర్, నియోజకవర్గ, మండలం కార్యదర్శులు శశికుమార్, రమేష్, టొల్వైస్ నాయకులు శ్యామలయ్య, వెంకట సుబ్బయ్య, ఎఐఎస్ఎఫ్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవాణి ట్రస్టు నిధులతో భారీగా ఆలయాల నిర్మాణం

- నిర్మాణంలో 2068 ఆలయాలు
- నేటికీ అందిన రూ.650 కోట్ల విరాళాలు -నిధులు దుర్వినియోగమయ్యే అవకాశమే లేదు
- సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారాన్ని భక్తులు నమ్మకండి
- మీడియా సమావేశంలో టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి

విశాలాంధ్ర - తిరుమల : శ్రీవారి వైభవాన్ని విశ్వ వ్యాప్తి చేయడంలో భాగంగా శ్రీవాణి ట్రస్టు నిధులతో రాష్ట్రంలోని 26 జిల్లాలతోపాటు తెలంగాణ, పాండిచ్చేరి, కర్ణాటక రాష్ట్రాలతో కలిపి మొత్తం 2,068 ఆలయాల నిర్మాణం జరుగుతోందని, ఈ పనులు వివిధ దశల్లో ఉన్నాయని టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో సోమవారం ఈవో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ హిందూ ధర్మప్రచారంలో భాగంగా శ్రీవేంకటేశ్వర ఆలయ నిర్మాణ ట్రస్టు(శ్రీవాణి)ను 2019లో ఏర్పాటుచేసినట్లు చెప్పారు. లక్ష రూపాయల లోపు విరాళం అందించే దాతలకు కూడా ప్రయోజనాలు వర్తింపచేయాలనే ఉద్దేశంతో శ్రీవాణి ట్రస్టుకు రూ.10 వేలు విరాళం అందించే దాతలకు ఒక బ్రేక్ దర్శన టికెట్ జారీ చేస్తున్నామని వివరించారు. ఈ ట్రస్టు నిధులతో పురాతన ఆలయాల పునరుద్ధరణ, నూతన ఆలయాల నిర్మాణం, ఆలయాల ధూపదీప నైవేద్యాలకు ఆర్థికసాయం అందిస్తున్నామని తెలిపారు.శ్రీవాణి ట్రస్టుకు ఇప్పటివరకు దాతల నుండి రూ.650 కోట్ల విరాళాలు సమకూరాయని తెలిపారు. సమరసత సేవా ఫౌండేషన్ సహకారంతో 2019వ సంవత్సరానికి ముందు 502 ఆలయాలు నిర్మించినట్టు వెల్లడించారు. అనంతరం ఈ ఫౌండేషన్ సహకారంతో 320 ఆలయాల నిర్మాణానికి రూ.32 కోట్ల శ్రీవాణి నిధులు మంజూరుచేశామని, వీటిలో 110 ఆలయాలు ఒకనెలలో, 210 ఆలయాలు 6 నెలల్లో పూర్తవుతాయని చెప్పారు. రాష్ట్ర దేవాదాయ శాఖ సౌజన్యంతో వెనుకబడిన ప్రాంతాల్లో 932 ఆలయాల నిర్మాణానికి సుమారు రూ.100 కోట్లు కేటాయించామని, దశలవారీగా ఇప్పటివరకు రూ.25 కోట్లు మంజూరుచేశామని వివరించారు. అదేవిధంగా, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 150 పురాతన ఆలయాల జీర్ణోద్ధరణ పనులు వివిధ దశల్లో ఉన్నాయని, ఇందుకోసం రూ.130 కోట్లు కేటాయించగా ఇప్పటివరకు రూ.71 కోట్లు విడుదల చేశామని తెలియజేశారు. ఈ విధంగా 1402 ఆలయాల నిర్మాణం ఆరు నెలల్లో పూర్తవుతుందన్నారు. మరో 667 ఆలయాల నిర్మాణానికి వినతులు పరిశీలనలో ఉన్నాయని, త్వరలోనే వీటిని ఖరారు చేసి నిర్మాణాలు ప్రారంభిస్తామని వెల్లడించారు. నిరాదరణకు గురైన ఆలయాల్లో ధూపదీప నైవేద్యాల కోసం ప్రతినెలా ఆలయ కమిటీ బ్యాంకు అకౌంట్‌లో రూ.5 వేలు జమ చేస్తామని, ఇందుకోసం రూ.12.50 కోట్లు విడుదల చేసినట్టు చెప్పారు. వెనుకబడిన ప్రాంతాల్లో నిర్మించిన ఆలయాల నిర్వహణకు గాను ప్రతినెలా రూ.2 వేలు ఆలయ కమిటీ బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నట్టు వివరి ంచారు. ఆలయాల నిర్మాణం జరుగుతున్నపుడు, పూర్తయిన తరువాత ఆలయ నిర్వహణను టిటిడి బృందం తరచూ తనిఖీ చేస్తుందని తెలిపారు.కాగా, శ్రీవాణి ట్రస్టుకు సంబంధించి 50 శాతం నిధులను టిటిడి జనరల్ అకౌంట్‌కు బదిలీ చేస్తున్నారని, ఆదాయం కోసమే శ్రీవాణి దర్శన టికెట్లు ఇస్తున్నారని, నిధులు దుర్వినియోగం అవుతున్నాయని సామాజిక మాధ్యమాల్లో అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని, ఇలాంటి దుష్ప్రచారాన్ని భక్తులు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. శ్రీవాణి ట్రస్టుకు ప్రత్యేకంగా బ్యాంకు అకౌంటు ఉందని, అందులోనే విరాళాలు జమ అవుతాయని చెప్పారు. టిటిడి నుండి సొమ్ము ప్రభుత్వానికి అందే ప్రసక్తే లేదన్నారు. మరింత ఎక్కువమంది సామాన్య భక్తులకు దర్శనం కల్పించేందుకు వీలుగా శ్రీవాణి ట్రస్టు దాతలకు ఇచ్చే బ్రేక్ దర్శన టికెట్లను 1000కి తగ్గిం చడం జరిగిందన్నారు. ఇందులో 750 టికెట్లు ఆన్‌లైన్‌లో, 250 టికెట్లు ఆఫ్‌లైన్‌లో రేణిగుంట విమానాశ్రయంలో జారీ చేస్తున్నట్టు చెప్పారు. మీడియా సమావేశంలో టిటిడి జెఈవోవీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహకిషోర్, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అంగన్వాడి కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

- ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట నిరసన

విశాలాంధ్ర - చిత్తూరు:రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి వర్కర్స్ హెల్పర్ల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏ పీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ అసోసియేషన్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సోమవారం చిత్తూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు అంగన్వాడి కార్యకర్తలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ .నాగరాజు, ఏ .పీ. అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు కే. ప్రభావతి లు మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్ హెల్పరుల్లు ప్రభుత్వానికి సంబంధించిన సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి ప్రజల్లో చైతన్య పరుస్తున్న అంగన్వాడీ వర్కర్లు హెల్పర్ల న్యాయమైన సమస్యలను ,పెండింగ్ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం , సంబంధిత శాఖఅధికారులు నిర్లక్ష్యం చేయడం తగదు అన్నారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ లకు ఫేస్ అతటికేటేషన్ అటెండెన్స్ తీసివేయాలని, సిగ్నల్ లేని ప్రదేశాల్లో చాలా సమస్య ఉందని తెలిపారు, అంగన్వాడి వర్కర్లను హెల్పర్లను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీని అమలు చేయాలని ,రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచి రిటైర్మెంట్ తర్వాత వేతనములో సగం పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అంగన్వాడీ వర్కర్లకు హెల్పర్లు ఇస్తున్న జీతం ప్రకారమే మినీ అంగన్వాడీ వర్కర్లుకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆరు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న టి ఏ ,డిఏ బిల్లును మంజూరు చేయాలి, ప్రతి నెల 5వ తేదీ లోపు గౌరవ వేతనం, వైఎస్ ఆర్ సంపూర్ణ పోషణ బిల్లు, కరెంటు బిల్లు చెల్లించాలి. ప్రభుత్వం సరఫరా చేసిన మొబైల్ ఫోన్లు సరిగా పనిచేయకపోవడంతో వాటి స్థానంలో కొత్త మొబైల్ ఫోన్లు ఇవ్వాలి. అంగన్వాడీ కేంద్రానికి సర్వే రిజిస్టర్లు, గ్రోత్, అటెండెన్స్ రిజిస్టర్లు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు . న్యాయమైన సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడుతున్నట్లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తదుపరి ఐసిడిఎస్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ పీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ప్రాజెక్టు యూనియన్ నాయకులు అరుణ, రమాదేవి, ఝాన్సీ లక్ష్మి, సంగీత, మాలతి ,హేమలత ,రాజ్యలక్ష్మి, లతా ,నాగరత్నమ్మ ,శేషమ్మ, ద్రాక్షాయని తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ వర్కర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నగరి ఐసిడిఎస్ ప్రాజెక్టు నందు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్(ఏఐటియుసి అనుబంధం) ప్రాజెక్టు నాయకురాలు కస్తూరి అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా టీ.కోదండయ్యమాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారిన అంగన్వాడి వర్కర్స్ సమస్యలు పరిష్కారం అవడం లేదని ,ప్రస్తుత జగనన్న ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుందని తమను కూడా గుర్తింపు లభించే విధంగా సహాయం చేయాలని డిమాండ్ చేశారు అంగన్వాడి ప్రధాన సమస్యలు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ కి ఫేస్ అతేంటికేషన్ అటెండెన్స్ తీసివేయాలని సిగ్నల్ లేని ప్రదేశాల్లో చాలా సమస్య ఉందని తెలిపారు తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారము గ్రాడ్యువిటీని ఆంధ్రప్రదేశ్లో వెంటనే అమలు చేయాలని తెలిపారు. ప్రతి నెల 5వ తారీఖు గౌరవ వేతనంతో పాటు వైఎస్సార్ సంపూర్ణ పోషణ బిల్లులు కరెంటు బిల్లులు సిబి ఈవెంట్ బిల్లులు చెల్లించాలని తెలిపారు అంగన్వాడి సెంటర్లకు బియ్యము పప్పు ఆయిల్ ప్రతినెల 1వ తేదీ రేషన్ డీలర్లే సెంటర్లకు చేర్చాలి అని సూచించారు రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాల కు పెంచాలి రిటైర్మెంట్ అయ్యాక వేతనంలో 50% పెన్షన్స్ సౌకర్యం కల్పించాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమానికి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు దేవిక శాంతి కస్తూరి శివగామి పవిత్ర ప్రియా ఏఐటీయూసీ నాయకులు నవమి సెల్వి ఆశ రేణుక టీచర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.

కళాకారుల నుంచి దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో వచ్చే నెల 13నుంచి 26వ తేదీ వరకు జరిగే మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడానికి ఆసక్తి గల కళాకారుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పురవీధుల ఉత్సవం, ధూర్జటి కళాప్రాంగణంలో ఈ సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఆసక్తి గల కళాకారులు ఈ నెల 25వ తేదీలోగా తమ దరఖాస్తులను శ్రీకాళహస్తీశ్వర ఆలయ కార్యనిర్వహణాధికారి కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

యువతకి ఆశాకిరణం యువగళం సారధి నారా లోకేష్

- యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర -చంద్రగిరి: ఆంధ్రప్రదేశ్ ఆశాకిరణం యువగళం సారధి నారా లోకేష్ యువతికి ఆశాకిరణమని తెదేపా నాయకులు పేర్కొన్నారు. సోమవారం చంద్రగిరి లో తెలుగు దేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను తెలుగు తమ్ముళ్లు అట్టహాసంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలు కు పంచిపెట్టారు. అనంతరం స్థానిక వినాయక స్వామి ఆలయంలో కొబ్బరి కాయలు కొట్టి లోకేష్ తలపెట్టిన పాదయాత్ర జయప్రదం కావాలని మొక్కు కానున్నారు. నగదు బదిలీ సృష్టికర్త తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి ఈ నెల 27 న కుప్పం నుండి ప్రారంభించే పాదయాత్ర లో నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ బాషా, మండల ప్రధాన కార్యదర్శి కొండూరు ప్రవీణ్ రాయల్, ముస్లీం మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు మన్సూర్, జెడ్పీటీసీ మాజీ సభ్యులు వీరంగారి రమేష్ రెడ్డి,సక్కూరు ధనంజయ రెడ్డి,విసురిపాటి శంకర్, బుజ్జి పురుషోత్తం నాయుడు,చంద్రకుమార్ నాయుడు, హేమాద్రి నాయుడు,లంకెళ్ళ లలిత,సింగు సుధ,హర్ష, గురుమూర్తి రెడ్డి, తులసి రెడ్డి,వెంకటముని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నారా లోకేష్ ఘనంగా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణ పరిధిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి గౌ శ్రీ నారా లోకేష్ జన్మదిన వేడుకలను సోమవారం ఎం బి రోడ్డు లో నగరి టీడీపీ నాయకులు పోతుగుంట విజయ్ బాబు ఘనంగా నిర్వహించడం జరిగింది. కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టాము. త్వరలో జిల్లా లో జరిగే యువగలం పాదయాత్రను జయప్రదం చేయాలని నేను తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ వాణిజ్య విభాగం కార్యదర్శి రవినాయుడు,మాజీ ఎంపీటీసీ దనపాల్, కేవీపీఎస్ డైరెక్టర్ సుమన్ నాయుడు,మాజీ కౌన్సిలర్ భాస్కర్,టీ ఎన్ టీ యూ సి జిల్లా కార్యదర్శి ప్రకాష్, ఎస్ సి సెల్ అధ్యక్షులు హెచ్ సుబ్రహ్మ ణ్యం,ముస్లిం మైనార్టీ అధ్యక్షులు మొహ్మద్ రఫి, సీనియర్ నాయకులు సొరకాయలరాజు,చంద్రాయాదవ్, రవియాదవ్, మే ఘనాథ్, ముని, శీను, వంశీ,అప్పయ్య, మొహమ్మద్, మీరా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బంగారుపేట వనరక్షణ సమితి సభ్యులకు కటింగ్ఆర్డర్ తక్షణమే ఇవ్వాలి

సాగు చేసుకున్నటువంటి భూమి 75 ఎకరాలు 75 మందికి పెంచాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి

విశాలాంధ్ర -తిరుపతి: సోమవారం సాయంత్రం బంగారు పేట ఒకటో వార్డు సచివాలయం వద్ద బంగారు పేట లో ఉన్నటువంటి వనరక్షణ సమితి సభ్యులతో ధర్నా జరిగింది ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ బంగారు పేట సంబంధించినటువంటి వనరక్షణ లో వేసినటువంటి జామకు కటింగ్ ఆర్డర్ ఇచ్చి వనరక్షణ సభ్యులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు 300 హెక్టార్ల భూమి ఉన్న కేవలం 2 ఎక్కార్లకు మాత్రమే కటింగ్ ఆర్డర్ ఇవ్వడం మిగిలిన 100 హెక్టార్లలో 20 లక్షల రూపాయల పంట ఉందని ఈ పంట కటింగ్ ఈకపోవడం వల్ల వనరక్షణలోనే వృథాయి అక్కడ పెద్ద పెద్ద మాన్లు తయారై విరిగి కిందపడి వృథా అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు అలాగే బంగారు పేట వనరక్షణ ఆనుకొని ఉన్నటువంటి 75 ఎకరాల భూమిలో గతంలో సాగు చేసుకున్నటువంటి సభ్యులకు బాలయ్యపల్లి రెవెన్యూ అధికారులు 144 సెక్షన్ పెట్టి ఆ భూముల్లోకి వెళ్ళనీకుండా చేయడం జరిగిందని ఆ భూమిలో తప్ప మిగిలిన భూమంతా కూడా సాగు చేసుకుంటూ ఉంటే రెవెన్యూ అధికారులు బంగారు పేట వనరక్షణ సమితి సభ్యులకు మాత్రం పరిమిషన్ ఇవ్వకపోవడం ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు ఫిబ్రవరి 4వ తారీఖు లోపల వారి సమస్య పరిష్కారం చేయకపోతే ఫిబ్రవరి 6వ తారీఖున వన రక్షణ సమితి సమితి సభ్యులతో తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన ఆందోళన చేస్తామని ప్రభుత్వానికి ఎత్తిరికి తెలియజేశారు బంగారు పేట సచివాలయ సెక్రటరీకి పునరక్షణ సమితి సభ్యులు సిపిఐ ఏ ఐ టి య సి నాయకులు కలిసి మెమరాండం సమర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాలకృష్ణ కే రాధాకృష్ణ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చెంగయ్య వెంకటగిరి సిపిఐ కార్యవర్గ సభ్యులు జాన్ శివ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి వెంకయ్య నరసింహులు రవి సంపూర్ణమ్మ పెంచులమ్మ , శివ వెంకటగిరి సిపిఐ నగర్ కార్యదర్శి

ఆమ్ ఆద్మీ పార్టీ గెలుపుకు శ్రీశైలం దర్శనం

విశాలాంధ్ర -చంద్రగిరి: రానున్న 2024 సాధారణ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ విజయం సాధించాలని ఆమ్ ఆద్మీ పార్టీ ఆంధ్ర రాష్ట్ర ఇంచార్జ్ ఆర్ మని నాయుడు రాష్ట్ర నాయకుల బృందం తో కలసి చిత్తూరు జిల్లా కన్వీనర్,చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జి విరుపాక్షి నవీన్ రెడ్డి జ్యోతిర్లింగాలలోని ఒకటైన "శ్రీశైల మల్లికార్జున బ్రమరాంబికా దేవిల దర్శనం చేసుకుని", ఈసారి 2024 ఎలక్షన్లలో "ఆమ్ ఆద్మీ పార్టీ" గెలవాలని శ్రీశైల మల్లికార్జున బ్రమరాంబిక దేవి సమేత దేవ దేవతలకు పూజ లు నిర్వహించారు.. ఈసారి అవినీతి రహిత కుల మత వర్గ భేదాలు లేనట్టి ఆమ్ ఆద్మీ పార్టీ గెలుపే లక్ష్యంగా గెలుపు కోసం కృషి చేయాలని ఆర్ మని నాయుడు కోరారు. విరుపాక్షి నవీన్ రెడ్డి ఆప్ రావాలి, అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వం వర్ధిల్లాలి ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి కావాలని కోరారు.

ఈనెల 28వ తేదీన సత్యనారాయణ స్వామి వ్రతం కు పేర్లు నమోదు చేసుకోండి...!

విశాలాంధ్ర -చంద్రగిరి: ఈనెల 28వ తేదీన ఉచిత సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం కు పాల్గొనన్న భక్తులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని శ్రీ గాయత్రి సేవా సమితి వ్యవస్థాపకులు బివి శివప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు .లోక కళ్యాణార్థం108 సంఖ్యతో ఉచిత సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు చంద్రగిరిలోని ఎస్ వివిఎస్ రెసిడెన్సీ. విజయనగర్ కాలనీ. దగ్గర 28 తేదీన శనివారం ఉదయం 7-30గం"ని"లకు (భీష్మాష్టమి) రోజున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత విశిష్టత కలియుగంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతమునకు అత్యంత ప్రధానమైనదని, ఈ వ్రతంలో పాల్గొన్న భక్తులకు ధనధాన్యాభివృద్ధి, సంతానం, ఇష్టకామ్యసిద్ధి, దీర్ఘ సుమంగళి యోగము కలుగునని తెలిపారు. పాల్గొనాలన్న భక్తులు ఫోన్ నంబర్లకు 9441234030,8919850595, 9490660006 ,9492634478 సంప్రదించాలని కోరారు. 24 తేదీ తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ఈ సదవకాశం భక్తులు సద్వినియోగం చేసుకొని శ్రీ సత్యనారాయణ స్వామి కృపకు పాత్రులగుదురని ఆశిస్తున్నామని అన్నారు.

అమరావతి జూనియర్ కాలేజీలో వ్యాస రచన పోటీలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి : పట్టణంలోని ముత్యాలమ్మ గుడి వీధిలో ఉన్న అమరావతి జూనియర్ కాలేజ్ నందు 25 తేదీ బుధవారం ఉదయం అమరావతి కాలేజీ మరియు లక్ష్మీ నరసింహ చారిటబుల్ ట్రస్ట్ వారి సౌజన్యంతో గ్రామీణ పట్టణ ప్రాంత పదవ తరగతి చదివే విద్యార్థులకు ఉచితంగా వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజే యడం జరుగుతుందని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఈ ప్రసూన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఈ ఎస్ ఎ 2023 ఎడ్యుకేషనల్ ఎగ్జామ్స్ స్టూడెంట్స్ కు మంచి చదువుతోపాటు డ్రాయింగ్స్ వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని అంతేకాకుండా ఉన్నత చదువులుకు ఆర్థిక సహాయం కూడా అందించడం జరుగుతుందని చారిటబుల్ మేనేజింగ్ ట్రస్ట్ సభ్యులు పసుపులేటి కిషోర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి భువనేశ్వరి పాల్గొంటారని కావున పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరూ ఈ పోటీ పరీక్షలో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి రాజేష్, మేనేజింగ్ ట్రస్టి సభ్యులు పసుపులేటి కిషోర్ కుమార్, డైరెక్టర్ వంజవాకం కల్పన కాలేజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇన్ ప్రిన్సిపల్ లేఓట్ ప్యాట్రన్ పై అభ్యంతరాలు తెలుపండి



విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఈ క్రింది భూమికి లేఓట్ రెగ్యులరేజషన్ స్కీం క్రింద ప్రభుత్వ జీ.వొ.నెం: 10, తేది: 10-01-2020 మేరకు తిరుపతి అర్బన్ డెవలెప్ మెంట్ అథారిటీ (తుడ) వారిచే ఇన్ ప్రిన్సిపల్ లేఓట్ ప్యాట్రన్ అప్రూవల్ చేసియున్నారని, ఈ భూమిపై ఎవైనా అభ్యంతరాలు ఉంటే తెలుపాలని కమిషనర్ తెలిపారు. ఈ మేరకు శ్రీకాళహస్తి పురపాలక సంఘం సిబ్బంది అప్రూవల్ కాపీలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి పురపాలక సంఘము పరిధిలో గల శ్రీకాళహస్తి రెవెన్యూ నెం: 127/8 (పి), 128/5, 6, 7, 8 (పి), 128/9 (పి), 141/1 (పి), 141/2, 141/5 (పి), 141/6, 147/4 (పి), 148/3 (పి), 148/4, 148/5 (పి), 148/6 (పి), 129/2,3, 132/9,8,4,6, 135/1 లలో భూమికి లేఓట్ రెగ్యులరేజషన్ స్కీం క్రింద ప్రభుత్వ జీ.వొ.నెం: 10, తేది: 10-01-2020 మేరకు తిరుపతి అర్బన్ డెవలెప్ మెంట్ అథారిటీ (తుడ) వారిచే ఇన్ ప్రిన్సిపల్ లేఓట్ ప్యాట్రన్ నెం: ఐపిఎల్పి 2020/టియుడె/ ఎస్కెఎల్టి/000960, ఐపిఎల్పి2020/టియుడె/ ఎస్కెఎల్టి/ 000961, ఐపిఎల్పి2020/టియుడిఎ /ఎస్కెఎల్టి/ 000962, అప్ర్రూవల్ చేసియున్నారని చెప్పారు. కావున పట్టణ ప్రజలకు తెలియజేయడమేమనగా పై తెలిపిన ఇన్ ప్రిన్సిపల్ లేఓట్ ప్యాట్రన్ పైన ఏమైన అభ్యంతరములు ఉన్నచో ఈ దినము నుండి 15రోజులలోగా పురపాలక సంఘ కార్యాలయము నందు వ్రాతపూర్వకముగా తెలియజేయ వలసినదిగా కమిషనర్ కోరారు.

స్పందనకు 233 అర్జీలు

విశాలాంధ్ర - చిత్తూరు : స్పందనలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ పేర్కొన్నారు.సోమవారం ఉదయం చిత్తూరు జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్, జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, డి.ఆర్.ఓ ఎన్. రాజశేఖర్ లతో కలసి జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీ దారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఇందులో మొత్తం:233 అర్జీలు రాగా, ఇందులో రెవెన్యూ శాఖకు శాఖ సంబంధించి 217, అర్జీలు రాగా మిగిలిన ఇతర శాఖలకు సంబంధించినవిగా అధికారులు గుర్తించారు . ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

రేపటి నుంచి మంత్రి పెద్దిరెడ్డి పర్యటన

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- పులిచెర్ల మండలంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బుధవారం ,గురువారం 29, 31వ తేదీ లలో పర్యటించనున్నారని ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి అన్నారు. పులిచెర్ల ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం మంత్రి పర్యటనపై అధికారులు ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు అభివృద్ధి పనుల నివేదికను సమగ్రంగా రూపొందించాలని గడపగడప సమస్యల పరిష్కారం నివేదిక తయారు చేయాలని సూచించారు. పర్యటనలో అధికారులు సచివాలయ సిబ్బంది ,వాలంటీర్లు అందరూ పాల్గొనాలని అన్నారు. ఈ సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి పీఏ ముని తుకారాం, ఎంపీడీవో సుగుణమ్మ, స్వచ్ఛంద కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్ .ఎస్ .రెడ్డి ప్రకాష్, ఏఎంసీ ఉపాధ్యక్షులు నాగరాజ ప్రసాద్, సచివాలయల కన్వీనర్ మురవత్ భాష, వైసిపి పరిశీలకులు రెడ్డి ఈశ్వర్ రెడ్డి, వల్లివేడు పృథ్వీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకుల మాట్లాడే పద్ధతి మార్చుకోవాలి

విశాలాంధ్ర - పాలసముద్రం : టిడిపి నాయకులు మాట్లాడే పద్ధతి మార్చుకోవాలని ఎంపీపీ శ్యామల శివ ప్రకాష్ రాజు అన్నారు సోమవారం నాడు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇక్కడున్న నాయకులు మనం సభ్య సమాజంలో ఉన్నామన్నది మర్చిపోయి చాలా అసభ్యకరంగా మాట్లాడుతున్నారని ఈ పద్ధతి మార్చుకోకపోతే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా ఎన్నడూ లేని విధంగా మన ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి చొరవతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని ఇవన్నీ వాళ్ల కళ్ళకు కనబడటం లేదా అని ఆయన అన్నారు. అదేవిధంగా ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న పాలసముద్రం నుంచి వనదుర్గాపురం వరకు రోడ్డు అయితేనేమి మామిడి మూల ప్రాజెక్ట్ అయితేనేమి శిధిలావస్థలో ఉన్న దేవాలయాలు అభివృద్ధి మరమ్మత్తులు ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగితే ఏమీ జరగనట్లు టిడిపి నాయకులు మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. ప్రజలు గమనిస్తున్నారని తగిన సమయంలో తగిన విధంగా ఓటు హక్కు ద్వారా నిరూపిస్తారని ఆయన అన్నారు.

జైల్లో ఉన్న టిడిపి మైనార్టీలకు అండగా ఉంటాం: అమీర్ బాబు

విశాలాంధ్ర - పుంగనూరు:-నియోజకవర్గ పరిధిలోని రొంపిచర్లలో గత 15 రోజులు క్రితం టిడిపి వైసిపి వర్గాల మధ్య జరిగిన ఘటనలో వైసీపీ నాయకుల ప్రోత్భలంతో పోలీసులు రొంపిచర్ల గ్రామానికి చెందిన 11 మందితెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులపై కేసులు నమోదు చేయడంతో వారందరూ పీలేరు సబ్ జైలు నందు ఉండడంతో వారందరిని ఇదివరకే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు స్వయంగా వచ్చి పరామర్శించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ కడప ఇంచార్జ్ అమీర్ బాబు నియోజకవర్గ మైనార్టీ యువ నాయకులు సామాజికవేత్త సయ్యద్ సుహేల్ భాష రాష్ట్ర క్రిస్టియన్ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పోలీస్ గిరి బీసీ సెల్ నాయకులు సురేంద్ర యాదవ్ పార్టీ నాయకులతో కలిసి సోమవారం రోజున పీలేరు సబ్ జైల్లో ఉన్న టిడిపి మైనార్టీ నాయకులు ను పరామర్శించడం జరిగింది ఈ సందర్భంగా కడప ఇంచార్జ్ అమీర్ బాబు మాట్లాడుతూ పార్టీ కోసం జైలు పాలైన మైనార్టీ నాయకులకు పార్టీ అండగా ఉంటూ వారి శ్రేయస్సుకోసం పనిచేయడం జరుగుతుందని వారందరికీ పార్టీ తరఫున బెయిల్ తీసివడంతో పాటు ఆ కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రెడ్డి భాష శ్రీకాంత్ రెడ్డి బాబు రెడ్డి శ్రీనాథ్ రామ్మూర్తి నల్లారి రియాజ్ కంచి సూరి జాఫర్ మున్వర్ ఛాను జిలాని తదితరులు పాల్గొన్నారు.

ఎస్.సి,ఎస్.టి హబిటేషన్స్‌లో శ్మశాన వాటికల ఏర్పాటు నిర్ణయం చారిత్రాత్మకం

విశాలాంధ్ర - చిత్తూరు : ముఖ్య మంత్రి ఎన్.సి,ఎస్.టి హబి టేషన్స్ లో శ్మశాన వాటిక ల ఏర్పాటు నిర్ణయం చారిత్రా త్మక మని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి కె. నారాయణ స్వామి పేర్కొన్నారు.సోమవారం సాయంత్రం చిత్తూరు అర్ అండ్ బి అతిథి గృహం లో గంగాధర్ నెల్లూరు నియోజక వర్గ పరిధిలోఅమలు అవుతున్న పథకాల అమలు తీరు పై ఉప ముఖ్య మంత్రి,కలె క్టర్ యం.హరి నారా యణన్,జాయింట్ కలెక్టర్ డా.ఎస్.వెంక టేశ్వర్, డిఎఫ్ ఓ చైతన్య కుమార్ రెడ్డి లతో కలసి పంచా యతీ రాజ్ ఎస్ ఈ చంద్ర శేఖర్ రెడ్డి, ఇరిగేషన్ ఎస్ ఈ విజయ్ కుమార్ రెడ్డి, జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, చిత్తూరు ఆర్ డి ఓ రేణుకా, డి ఎం అండ్ హెచ్ ఓ డా. ప్రకాశం,జిడినెల్లూరునియోజకవర్గ తహ శీల్దార్ లు, ఎం పి డి ఓ ల తో సమీక్ష నిర్వహించారు.ఈ సంద్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్ సి,ఎస్.టి హబి టేషన్స్ లో శ్మశాన వాటిక ల ఏర్పాటు కు చర్యలు చేపట్టిం దని ఈ అంశం నకు సంబంధించి అధికా రులు మనసు పెట్టి పని చేయాలని తెలిపారు..ఎస్ సి, ఎస్ టిల అభివృద్ధి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలి పారు..రాష్ట్ర ప్రభు త్వం అన్ని వర్గాల సంక్షేమ కోసం పథకాలను పూర్తి పారదర్శకత తో అమలు చేయడం జరుగు తున్నదని తెలిపారు.. జీడి నెల్లూరు నియోజక వర్గ పరిధిలో పి ఆర్, రోడ్లు భవనాలు శాఖ ఇరిగేషన్, జడ్పీ నిధులతో జరు గు తున్న పనులు మరియు ఇతర శాఖ ల ద్వారా జరుగు తున్న అన్ని పనుల లో పురోగతి ఉండా లని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లా దుతూ ఎస్ సి,ఎస్ టి హ్యాబిటేషన్ లలో శ్మశాన వాటిక లకు కేటా యించిన స్థలం నకు హద్దులు నిర్ణ యించి బోర్డులు ఏర్పాటు చేసి జియో ట్యాగింగ్ చేసి ఫోటో లుతీయాలనన్నారు. ఎస్ సి, ఎస్.టి, బీసీ ,మైనారిటీ, లకు డికెటి పట్టాల మం జూరు కు భూముల అసైన్మెంట్ ప్రక్రియను వేగవంతం చేయాల న్నారు.

శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామికి విశేష పూజలు

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో మాఘమాసం సోమవారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకం, రుద్రాభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరణ చేశారు. అర్చనలు, పూజలు జరిపి నైవేద్యం సమర్పించారు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఫణి ప్రకాష్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు:- తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ నారా లోకేష్ జన్మదినం సోమవారం రోజున కావడంతో పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలోని తెలుగు తల్లి వృద్ధాశ్రమంలో వృద్ధుల సమక్షంలో భారీ కేకును కట్ చేసి వృద్ధులకు పంచి పెట్టడం జరిగింది అదేవిధంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించి పండ్లు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఎంతోమంది యువతకు నేనున్నాను అంటూ భరోసా ఇచ్చే నేత పార్టీలో యువతకు ప్రాధాన్యం కల్పిస్తూ ముందుకు వెళుతున్న నేత యువత కోసం యువగళం పేరుతో పాదయాత్ర చేయడానికి ముందుకొస్తున్న నారా లోకేష్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు ఆసూరి బాలాజీ నాయకులు సీవీ రెడ్డి మోహన్ నాయుడు దేశాధి ప్రకాష్ డీకే శ్రీనివాసులు కేసవామూర్తి రమణ మధు రమేష్ చిట్టి నాగ ఏమాద్రి నూరుల్లా షామీర్ సయ్యద్ అహ్మద్ ఆలీ పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద 108 సిబ్బంది నిరసన

విశాలాంధ్ర - చిత్తూరు: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం చిత్తూరు కలెక్టర్ కార్యాలయం ఎదుట 108 సిబ్బంది నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు సిబ్బంది మాట్లాడుతూ తమను ప్రభుత్వ ఒప్పంద ఉద్యోగులుగా గుర్తించాలని. పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా వర్తింపజేయాలన్నారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలని, ప్రతి నెల సక్రమంగా జీతాలు చెల్లించాలని ఇటీవల తొలగించిన సిబ్బంది తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పలువురు 108 సిబ్బంది సిఐటియు నాయకులు గంగరాజు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పేదల కోసమే జగనన్న ప్రభుత్వం:నారాయణస్వామి

విశాలాంధ్ర - పాలసముద్రం : పేదల కోసమే ఈ జగనన్న ప్రభుత్వం అని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి అన్నారు గడప గడప కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు వెంగల్ రాజు కుప్పం పంచాయతీ పరిధిలో ఆయన ప్రతి గడపకు పోయి అందరిని ఆప్యాయంగా పులకరిస్తూ వారి యోగక్షేమాలు అడుగుతూ జగనన్న పథకాలు వివరిస్తూ ఏదైన సమస్యలు ఎవరైనా చెబితే అధికారులను పిలిచి అప్పటికప్పుడే పరిష్కరిస్తూ ముందుకు సాగారు తరువాత విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఎస్సీలను ఎస్టీలను అణగదొక్కే ప్రయత్నం జరిగిందే తప్ప వాళ్ళ అభివృద్ధికి ఏ రోజు తోడ్పడలేదని జగనన్న ప్రభుత్వం వచ్చాక ఎస్సీలు ఎస్టీలకు పెద్దపీట వేసి మంత్రి పదవులు ఇచ్చిన ఘనత జగనన్నదని కులం మతం పార్టీ లు చూడకుండా ప్రభుత్వ పథకాలు అందిస్తూ పేదల అభివృద్ధికి తోడ్పడుతున్న ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం అని రైతులకు ఇచ్చిన మాటను నెరవేర్చని ప్రభుత్వం గత ప్రభుత్వం అని ఈ ప్రభుత్వంలో రైతుల కోసం రైతు భరోసా కేంద్రాలు పెట్టి రైతులకు ఎన్నో పథకాలు పెట్టి రైతన్న లో కళ్ళల్లో ఆనందం చూసిన ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం అని ఆయన అన్నారు అదేవిధంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాంటును 10 సంవత్సరాలు పొడిగించిన ఘనత జగనన్నదని అదేవిధంగా ప్రతి పేద పిల్లవాడు ఉన్నత చదువులు చదవాలని ఆశయంతో ప్రభుత్వం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టారని ఆయన అన్నారు ఇంత అభివృద్ధి జరుగుతున్న ప్రతిపక్షం వాళ్ల కళ్ళకు కనపడలేదని ప్రభుత్వంపై బురద చల్లడమే పనిగా పెట్టుకున్నారని ఎన్ని నీచ రాజకీయాలు చేసిన ప్రజల ఆశీస్సులు జగనన్నకు మెండుగా ఉన్నాయని రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్ష వాళ్లకి ప్రజలే బుద్ధి చెబుతారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ శివప్రకాశ్ రాజు మండల వైసీపీ కన్వీనర్ తులసి యాదవ్ వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్ తాసిల్దార్ బాబు ఎస్సై సురేష్ ఎంపీడీవో విద్యావతి తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ హయాంలో ప్రజల్లోకి వెళ్లే సత్తావున్నది వైసీపీకే : ఎమ్మెల్సీ భరత్

విశాలాంధ్ర - కుప్పం : సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలన ప్రధానంగా ప్రజాసంక్షేమమే లక్ష్యంగా సాగుతోందని, ప్రభుత్వ హయాంలో ప్రజల్లోకి వెళ్లే సత్తా వున్నది కేవలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కే అని, ప్రజల్లోకి వెళ్తున్నామని ఎమ్మెల్సీ కే.ఆర్.జే భరత్ శాంతిపురం మం. కర్లగట్ట గ్రామం, ప్రీతిచామనురు లో నిర్వహించిన గడప గడపకు మీ ప్రభుత్వం కార్యక్రమం లో అన్నారు. ఎమ్మెల్సీ భరత్ ప్రతి గడప గడపకూ వెళ్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ తక్షణమే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నారు. అధికారులను ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టానని, సమస్యలను పరిష్కరించేలా ఆదేశాలు జారీచేస్తున్నారు. నియోజకవర్గంలో ప్రతీ గ్రామంలోనూ గడప గడప కార్యక్రమంలో అడుగడుగునా హారతులతో ఎమ్మెల్సీ భరత్ కు ఘన స్వాగతం పలుకుతున్నారు. కర్లగట్ట, ప్రీతిచామనురు గ్రామాల్లో గడప గడపకు మీ ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు సంక్షేమ పథకాలు, నవరత్నాల పథకాలు మాకు చాలా ఉపయోగకరంగా వుందని, ఆర్థిక పరంగా అభివృద్ధి చెందుతున్నామని, ప్రజలే స్వయంగా ఎమ్మెల్సీ భరత్ కు వివరించడం విశేషం. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హేమమాలిని, ఎంపీపీ వసుంధర కోదన్ రెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాసులు, ఎంపీటీసీ వెంకటేష్, మండల వైసిపి కన్వీనర్ దండపాని, సర్పంచ్, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - కార్వేటినగరం: గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని వైఎస్సార్సీపీ ఎంపీపీ లతబాలాజీ అన్నారు. సోమవారం మండలంలోని కనికాపురం గ్రామానికి రోడ్డు నిర్మాణా పనులను మండల కన్వీనర్ ధనంజయవర్మ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి. చొరవతో గ్రామీణ రోడ్లకు మహర్దశ వచ్చిందని అన్నారు. ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు, బీటీ రోడ్లు నిర్మాణం చేపట్టిన ఘనత కూడా వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కనికా పురం గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక పోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు వచ్చిన సమాచార మేరకు ఎంపీపీ నిధులతో రూ.5లక్షలు వెచ్చించి రోడ్డు వేయడం జరుగుతుందన్నారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లోను ఇంటర్నల్ రోడ్డు 95 శాతం పూర్తి అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శీలారాణి, వెంకటేశులునాయుడు. ఎంపీటీసీ విమల. మాజీ ఎంపీటీసీ జేమ్స్ శేషాద్రి. మునిరామనాయుడు, సంజీవనాయుడు, నరసింహనాయుడు, ఎంపీడీవో మోహనమురలి, పురందర్ పలువురు పాల్గొన్నారు.

ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర - పుంగనూరు :మండలంలోని రాగానుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న బలిజపల్లికి చెందిన రైతు కే సత్యనారాయణ కుమారుడు ఏ ఎన్ కుంట ఏపీ మోడల్ స్కూల్ లో సెవెంత్ క్లాస్ చదువుతున్న కే గౌరీ శశిధర్ పాఠశాల తరపున రాష్ట్రంలోని శ్రీకాకుళం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఉన్న కేఆర్ స్టేడియంలో జరిగిన అండర్ 14 రాష్ట్రస్థాయి హతలాటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచి నాలుగో స్థానంలో నిలవడం జరిగింది పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు టిఎన్ రమ ఉపాధ్యాయులు బృందం పిఈటీ లు విద్యార్థి కే గౌరి శశి ధర్ను ఘనంగా అభినందించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి ఎన్ రమ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీల్లో మా పాఠశాల విద్యార్థులు ప్రతిభా కనబరచడం చాలా సంతోషంగా ఉందన్నారు రానున్న రోజుల్లో దేశస్థాయిలో ప్రతిభ కనబరిచే విధంగా విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతుందని తెలియజేశారు విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో కూడా రాణించాలని సూచించారు.

పూతలపట్టు సుబ్బారెడ్డి సేవలు విలువైనవి

విశాలాంధ్ర - ఐరాల : పూతల పట్టు మండల దివంగత వైస్ ఎంపీపీ పూతలపట్టు సుబ్బారెడ్డి ప్రజలకు అందించిన సేవలు విలువైనవి అని రాష్ట్ర విద్యుత్,అటవీ పర్యావరణ మరియు మైనింగ్ శాఖ మంత్రి వర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు.సోమవారం నాడు మంత్రి వర్యులు తిరుపతి లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో పూతలపట్టు సుబ్బారెడ్డి సతీమణి గౌహతి రెడ్డి కి ఆయన వైద్య ఖర్చులకు సంభందించి వచ్చిన చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పూతలపట్టు మండలంలో నే గాక జిల్లాలోనూ అనేక పదవులను పొందిన సుబ్బారెడ్డి విశేషమైన సేవలను అందించడం తో పాటు వివాద రహితునిగా పేరు పొందిన వ్యక్తి అని రాజకీయాలలో విశిష్టమైన స్థానాన్ని పొందారని ఆయన మరణం వ్యక్తి గతంగా ఎంతో అనుబంధము వున్న తనకు తీరని లోటని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా గౌహతి సుబ్బారెడ్డి తో పాటు ఆయన తనయులు తేజేశ్వర్ రెడ్డి,గునేశ్వర్ రెడ్డి లు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - చిత్తూరు : టిడిపి యువనేత ఈనెల 20వ తేదీ నుంచి చేపట్టనున్న పాదయాత్రను విజయవంతం చేయాలని పలువురు టిడిపి నేత పిలుపునిచ్చారు. సోమవారం చిత్తూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ నుంచి కుప్పంలో ప్రారంభం కానున్న లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయుడానికి పార్టీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దొరబాబు మాజీ మేయర్ కటారి హేమలత. దేశం నేతలు వసంత్ కుమార్ మోహన్ రాజ్ సురేంద్ర కుమార్ తదితరు నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సహకారం అవసరం

విశాలాంధ్ర - పులిచెర్ల-కల్లూరు: పూల మొక్కల ఉద్యానవనానికి ఉపాధ్యాయులు సహకారం ఎంతో అవసరమని హెచ్ఎం పోకల తాతయ్య అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరుజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'పాఠశాల ఉద్యానవనం' అభివృద్ధి కార్యక్రమం శనివారం నిర్వహించారు. పూల మొక్కల ఉద్యానవనానికి ఉపాధ్యాయులు పుష్పలత, మధుసూదన్ రెడ్డి ,వేణుగోపాల్, ప్రకాష్, పద్మ వేణి, మోహన్, కన్నగి దాతలుగా ముందుకు వచ్చి రూ.8000 విలువ 100 ఉద్యానవన మొక్కలను వితరణగా ఇచ్చి వాటిని ఉపాధ్యాయులే నాటారని హెచ్ఎం తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ పాఠశాలలో ఏర్పాటు చేస్తున్నా' పూలమొక్కల ఉద్యానవనానికి' ప్రతి ఉపాధ్యాయుడు సహకరించాలని, ఈ అలంకరణ మొక్కలు పాఠశాలకు మరింత అందాన్నిస్తాయని అన్నారు. పూల మొక్కలతో పాఠశాలకు అందమని అన్నారు. మొక్కలను సంరక్షించే బాధ్యతను ఉపాధ్యాయులు , విద్యార్థులు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వనపర్తి వెంకట సిద్ధులు ,రాజేంద్ర, రహమత్ భాషా , మోహన్ బాబు ,నాగరాజు, ముహమ్మద్ రఫీ ,సైదుల్లా తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

విశాలాంధ్ర - కార్వేటినగరం: ప్రభుత్వ పాఠశాల ల్లోనే నాణ్యమైన విద్య లభిస్తోందని బాలాజీ అన్నారు. మండలంలోని దేరాకండ్రిగ గ్రామానికి చెందిన బాలాజీ కటుంబ సభ్యులు తన తల్లిదండ్రులు గురవయ్యనాయుడు, నరసమ్మల జ్ఞాపకార్థం సఫమవారం డీఎం పురం ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థులకు పరీక్షా సామగ్రిని వితరణ చేశారు. ఈ సందర్భంగా దాత బాలాజీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య, క్రమశిక్షణ అలవడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలో విద్యనభ్యసించిన వారే అత్యధికంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో రాణిస్తూ ఉన్నత శికరాలకు చేరుకున్నారు వారు ఉన్నారని గుర్తు చేశారు. అనంతరం పాఠశాల హెచ్ఎం నమ్మశ్శివాయ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు దాతలు పెన్నులు, ఎరేజర్, పెన్సిల్స్, ప్యాడ్స్ అలాగే జామెంట్రీ బాక్సులు, వంటి పరీక్షా సామగ్రిని వితరణ చేసి ప్రోత్సాహించడం అభినందనీయమని కొనియాడారు. బాలాజీ కుటుంబ సభ్యులు ప్రతి ఏటా వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం విద్యార్థులకు పలు రకాల వితరణ చేస్తూ ప్రోత్సాహం చేస్తుంటారని గుర్తు చేశారు. క్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునీలు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకుడు యుగంధర్ నాయుడు, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థులకు పరీక్షా సామగ్రిని వితరణ చేస్తున్న బాలాజీ కుటుంబ సభ్యులు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

పలమనేరు- విశాలాంధ్ర :పలమనేరులో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలమనేరు పట్టణంలో కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో పట్టణ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక మార్కెట్ కమిటీ ఎదుట అన్న క్యాంటీన్ వద్ద కేక్ ను కట్ చేసి పలువురికి పంచి పెట్టారు. అనంతరం దండపల్లి రోడ్డులోని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో నాయకులు ఆర్ బి సికుట్టి,గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్, మదన్, లోకేష్, శ్రీధర్, సుధాకర్,రామూర్తి,వెంకట్రమణ,మురళి, శ్రీనివాసులు, అస్లాం,సురేంద్ర, మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 101టెంకాయలను కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. తదుపరి నడింపల్లి రిమ్మర్స్ స్కూల్ నందు పండ్లు రొట్టెలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమశేఖర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి,మురళి, చిట్టి, రవి తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - ఐరాల : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా దేశం పార్టీ నాయకులు సోమవారం కాణిపాకంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టి మ్రొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు , మాజీ కానిపాకం ఆలయ చైర్మన్ మని నాయుడు, కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్ నాయుడు, నరసింహులు నాయుడు మరియు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - ఐరాల : ఐరాల మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ ఐరాల మండల శాఖ 2023వ సంవత్సరం క్యాలెండర్ ను సోమవారం ఎంపీడీవో నిర్మలాదేవి, ఐరాల మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ బుజ్జి రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నిత్య సురేష్ రెడ్డి, జిల్లా వైయస్సార్ సిపి పార్టీ ప్రచార ప్రధాన కార్యదర్శి ధనచంద్రారెడ్డి, ఎంపీటీసీ మమత సురేంద్ర యాదవ్, పి. ఆర్. టి .యు. టీచర్స్ యూనియన్ మండల అధ్యక్షులు శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి ఎస్. మధు మండల గౌరవ అధ్యక్షులు హేమచంద్ర రెడ్డి, మండల కోశాధికారి విజయలక్ష్మి, మండల మహిళా ఉపాధ్యక్షురాలు రేఖ మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న విద్యార్థిని

విశాలాంధ్ర - చౌడేపల్లి : చౌడేపల్లి మండలం చారాల జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలలో 6 వ తరగతి చదువుతున్న పి శరణ్య, ఇటికనెల్లూరు గ్రామానికి చెందిన అమ్మాయి. పాటశాల మైదానంలో ఆడుకుంటుండగా ఆమెకు 12 గ్రాముల బంగారు గొలుసు (సుమారు 70000 విలువ కలిగిన) దొరికింది. అమ్మాయి నిజాయితీగా తన క్లాస్ టీచరైన శివకుమార్ కు అప్పగించింది. ఆ తరువాత హెచ్.యం నరసింహులు మరియు ఇతర ఉపాధ్యాయుల సమక్షంలో గొలుసు పోగొట్టుకున్న వేదశ్రీకి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపద్యాయనీ, ఉపాధ్యాయులు పాల్గొని శరణ్యను అభినందించడం జరిగింది.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటి నగరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జీడి నెల్లూరు ఇన్ చార్జ్ కోఆర్డినేటర్ భీమినేని చిట్టిబాబు నాయుడు సూచనల మేరకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు జన్మదిన జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చంగల్రాయ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎం. రాజేందర్ రెడ్డి ,రాష్ట్ర మైనార్టీ సెల్ మీడియా కోఆర్డినేటర్ సయ్యద్ పర్వేజ్, నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు నౌషాద్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వరరాజు, జిల్లా తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శి బీగాల రమేష్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు రవి యాదవ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు సోమశేఖర్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి హేమంత్ రెడ్డి, నియాజ్ ,చిరంజీవి, మహమ్మదాలీ, ప్రసాద్, కుమార్ ,భాస్కర్ ,దస్తగిరి, వెంకట కృష్ణ యాదవ్, సందాని, మోహన్ ,మునీర్ ,గిరి, మున్నా ,నిసార్, ఆజాద్, వసీం తదితరులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు నారా లోకేష్‌కి తెలిపారు.

కాణిపాకం గోసంరక్షణ ట్రస్ట్‌కి విరాళం

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ది వినాయక స్వామి దేవస్థానం నందు గల గోసంరక్షణ ట్రస్ట్ కి బెంగళూరు వాస్తవ్యులు పాండురంగ సింగ్ కుటుంబ సభ్యులు 1,00,116 రూపాయలు డిడి రూపంలో ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి దగ్గర అందజేశారు. దాతలకు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు కోదండ పాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి

విశాలాంధ్ర -పలమనేరు :పలమనేరు స్థానిక శాఖ గ్రంథాలయంలో ఆజాద్ హింద్ ఫౌజ్ సైనిక వ్యవస్థాపకులు సుభాష్ చంద్రబోస్ యొక్క126 వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం జరిగిందని గ్రంథాలయ అధికారి హేమకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. భరతమాతను బ్రిటిష్ వారి యొక్క కబంధహస్తాలలో విముక్తి ప్రయత్నించిన స్వాతంత్ర సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ అన్నారు. ఈ మహాత్మునికి జయంతి ఉత్సవాలే గాన వర్ధంతి లేనటువంటి గొప్ప వీరుడు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నంద గోపాల్,ఆంజనేయులు,కృష్ణమూర్తి, శేఖర్, పురప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు:-పులిచెర్ల మండలం మంగళంపేటలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ముల్లంగి వెంకటరమణ తెలిపారు. పులిచెర్ల మండలం మంగళంపేటలో అల్తాఫ్ ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మదిన వేడుకలను నిర్వహించి కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూర్ భాషా, అన్సర్ భాష, మోహన్ దాస్ ,నజీర్, గుండాల బాబు, మునికృష్ణ, యుగంధర్, దక్కా హరి ,సుబ్బరాజు, సయ్యద్ బాషా ,ఫజిలుద్దీన్, భాష,పెద్ద ఎత్తున టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సిపిఐ పోరాటనిధి కోసం హుండీల పంపిణీ ...

- సీపీఐ జిల్లా కార్యదర్శి పి మురళి

విశాలాంధ్ర - తిరుపతి : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రజా పోరాటాల నిధి కోసం కమ్యూనిస్టు పార్టీ సభ్యులు సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో విరాళాలు ఇచ్చి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి పిలుపునిచ్చారు సోమవారం తిరుపతి రూరల్ మండలం ఏపీ బర్డన్ కాలనీ కార్ల మార్క్స్ నగర్లలో సిపిఐ శాఖ జనరల్ బాడీ సమావేశాలు జరిగాయి ఈ సందర్భంగా ప్రతి సభ్యునికి పార్టీ హుండీలు పంపిణీ చేశారు . ఈ సమావేశాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి మాట్లాడుతూ నేడు భారతదేశంలో మతోన్మాదం తో కూలోన్మాదంతో కొట్టుక చేస్తున్నదని ఈ మత చాందసవాదుల నుండి దేశాన్ని రక్షించుకోవడానికి కమ్యూనిస్టు పార్టీ తమ వంతు కర్తవ్యం గా గట్టి పోరాటాలు నిర్వహించేందుకు అవసరమైన నిధి సమీకరణ కోసమే ప్రతి పార్టీ సభ్యుని ఇంట్లో ఉండి ఏర్పాటు చేసుకోవడం ద్వారా అవసరమైనన్ని నిధులు సమకూర్తాయని అందుకోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఈ హుండీలను మీ ఇళ్లలో ఉంచుకొని పార్టీ అవసరాలు తీర్చాలని కోరారు ఫిబ్రవరి 6వ తేదీన కలెక్టర్ కార్యాలయం జగనన్న ఇళ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఉచితంగా ఇవ్వాలని జరిగే మహా ధర్నాకు జగనన్న ఇంటి స్థలాల లబ్ధిదారులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపుని చ్చారు ఈ మహా ధర్నాకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ ముఖ్యఅతిథిగా హాజంవుతున్నట్లు ఆయన తెలిపారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య కే రాధాకృష్ణ నగర కార్యదర్శి జే విశ్వనాథ్, కత్తి రవి ,శాఖా కార్యదర్శులు ఎం రామకృష్ణ , సునీల్ , ఆర్ బలరాం రామ్మూర్తి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి జే నాగరాజు దప్పుసూరి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తు లోకేష్ తోనే సాధ్యం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండల కేంద్రంలో బజార్ వీధిలోని కూడలి యందు సోమవారం తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు మావిళ్లపల్లి సుధాకర్ నాయుడు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రివర్యులు, నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కొర కు లోకేష్ బాబు చేస్తున్న పాదయాత్రతో రాష్ట్ర ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన ఏకైక నాయకుడు నారా లోకేష్ మంత్రిగా ఉన్నప్పుడు పట్టణ గ్రామీణ ప్రాంతాలు తేడా లేకుండా సిమెంట్ రోడ్ల నిర్మాణం మరియు ఎల్ఈడి లైట్లు ఏర్పాటుచేసి ఘనత ఆయనకే దక్కుతుందన్నారు లోకేష్ జన్మదిన సందర్భంగా ఆయనకి కలియుగ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు తో ఆరోగ్యం, ఐశ్వర్యం ,ఉన్నత పదవులు అలంకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో భాస్కర్ యాదవ్, రవి యాదవ్, దాము, శశియాదవ్ ,అన్ని గ్రామాల నుంచి నాయకులు కార్యకర్తలు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పెళ్లకూరు : మండలంలోని కొత్తూరు పార్టీ కార్యాలయంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువత అధ్యక్షుడు మోహన్ నాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం మరియు చాక్లెట్లు పంచడం జరిగింది.. ముఖ్య అతిథులుగా నెలవల సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నారా లోకేష్ వంద రూపాయలు బీమా కట్టించి ఇన్సూరెన్స్ వచ్చే విధంగా చేసిన గొప్ప వ్యక్తి నారా లోకేష్ అని తెలియజేశారు. దేశంలో బడుగు బలహీన వర్గాలకు ఇన్సూరెన్స్ ఏ పార్టీ అయినా ఇచ్చిన దాకలే లేవు లేవని తెలియజేశారు. కార్యకర్తల సంక్షేమే సమాజం సంక్షేమాన్ని తెలియజేశారు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వాయిస్ స్వేచ్ఛ మరియు ప్రసంగా చేపట్టే కార్యక్రమాలు ఆ రోజు రాజ్యాంగంలో నిర్మించబడినవి కాబట్టి వాటిని కూడా బంగపర్చాలని వైయస్సార్ ప్రభుత్వం చూస్తుందని నెలవ ల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, ఒట్టి కొండల శేఖర్ నాయుడు, మోహన్ నాయుడు, మురళి నాయుడు, ప్రసాద్ నాయుడు, సుబ్రహ్మణ్యం రెడ్డి, రాధా నాయుడు, హరినాయుడు, వేలూరు రమణయ్య, బాలరాజు, యుగంధర్, పరశురాం, డీ.సుబ్రహ్మణ్యం, గంగా బత్తిన రామకృష్ణ, తదితరులు పాల్గొనడం జరిగింది.

నిరుద్యోగ యువతీ యువకులకు ఒక వరం" మెగా ఉద్యోగమేళా"

- డిఆర్డిఎ జిల్లా ఉద్యోగ కల్పన ఏపిఎం సుదర్శన్

విశాలాంధ - సత్యవేడు: సత్యవేడు ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ప్రాంగణంలో జనవరి 24వ తేదీ(నేడు) జరగనున్న మెగా ఉద్యోగమేళ నిరుద్యోగులైన యువతీ యువకులకు ఒక వరమని డిఆర్డిఎ జిల్లా ఉద్యోగ కల్పన ఏపీఎం సుదర్శన్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ,సిడక్,ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ సంయుక్త ఆధ్వర్యంలో ఉద్యోగమేల జరుగుతుందన్నారు.నిరుద్యోగులైన యువత యువకులకు ఉద్యోగ కల్పనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సూచన మేరకు ఉద్యోగ మేళ నిర్వహించినట్టు ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో జరగనున్న ఉద్యోగమేళాలో 15బహుళ జాతీయ కంపెనీల ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూ నిర్వహిస్తారన్నారు.పదవ తరగతి,ఇంటర్,డిప్లమో, పీజీ, తదితర అర్హతలు ఉన్న యువతీ యువకులు ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చునని ఆయన పేర్కొన్నారు.బహుళ జాతీయ కంపెనీల ద్వారా 1300 ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఉద్యోగాల హెూదా అనుసరించి వివిధ కంపెనీలు అనుసరించి పదివేల నుంచి 30 వేల రూపాయల వేతనాలు ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయ్యే వారికి చెల్లించనున్నట్టు చెప్పారు.ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు ఆధార్ కార్డు జిరాక్స్,బయోడేటా,అర్హతకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావలసి ఉన్నట్టు ఆయన వివరించారు.ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్న మెగా ఉద్యోగమేలను స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రారంభించనున్నట్టు ఆయన చెప్పారు. నిరుద్యోగులైన యువతీ యువకులు ప్రతి ఒకరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

జగనన్న ఆశీర్వదించండి ఎమ్మెల్యే కిలివేటిసంజీవయ్య

విశాలాంధ్ర - పెళ్లకూరు : మండలంలోని పెళ్లకూరు గ్రామంలో గడపగడప కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అనుతనాయలేదని ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు అందజేసి అడిగి తెలుసుకుంటున్న సంజీవయ్య. ఏం తల్లి బాగున్నావా, ఆసరా వచ్చిందా పెన్షన్ అందిందా ఇవన్నీ ఎవరిచ్చారో తెలుసా జగనన్న అని ఎమ్మెల్యే సంజీవ య్య తెలియజేశారు. జగనన్న గుర్తుపెట్టుకోండి మీ సంజీవని ఆశీర్వదించండి అని వివరించారు. ముందుగా లబ్ధిదారులకు మూడేళ్ల అందిన ప్రభుత్వ పథకాలు గురించి చెప్పి వాటి ద్వారా అందిన లబ్ధి గురించి తెలియజేస్తున్న ఇవన్నీ ఇచ్చిన జగనన్న మర్చిపోవద్దని మీ ఎమ్మెల్యే సంజీవయ్య ను గుర్తుపెట్టుకోండి ఆశీర్వదించండి అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ నడిచారు ఆయనతో పాటు ఎన్ డి సి సి బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మరియు ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి మరియు ప్రిస్కిల జడ్పిటిసి, మూరాబత్తిన సుధాకర్, చైతన్య కృష్ణారెడ్డి, రఘు నాయుడు, అశోక్, చెంచు రామయ్య, మట్టిపాటి చెంగయ్య, మోహన్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాఖలోజరిగే "కార్మికమహాగర్జన" జయప్రదంచేయండి: సిపిఐ

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటయుసి) రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా తిరుపతి జిల్లా సోమవారం ఉదయం 10 30 నిమిషాలకు సూళ్లూరు పేట రెవిన్యూ డివిజనల్ అధికారి మరి యు సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ వారి కార్యాలయం ఎదుట సిపిఐ- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష జరిగింది. సిపిఐ, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శులు సుధాకర్ రెడ్డి, నాగేంద్రబాబుల అధ్యక్షతన జరిగిన ఈ దీక్షను ద్దేశించి సీపీఐ జిల్లా కార్యదర్శి పి మురళి ,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రాధాకృష్ణలు మాట్లాడుతూ దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రైవేటీకరణ విధానాలను అడ్డుకోవాలని, ప్రభుత్వ రంగాలను కాపాడుకోవాలని, ఇప్పటికే ప్రభుత్వ రంగ సంస్థ లన్నీ నిర్వీర్యం చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయని, అందులో భాగంగా అసంఘ టితరంగా కార్మికులైన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిర్వీర్యం చేసి కోట్లాది రూపాయల నిధులు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో వాడుకుంటుందని ఆ యన ఆవేదన వ్యక్తం చేశారు. చదువు రాని నిరక్షరాసులు భవనిర్మాణ కార్మికులందరినీ రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని వారు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. రాష్ట్రం లో ఉన్న పరిశ్రమ తెలుగు ప్రజల భావద్వేగాలతో, బలి దానాలతో, నిర్మితమైన ఉక్కు ఉత్పత్తిలో దేశంలోనే మన్నికైనా, నాణ్యమైన విశాఖ ఫ్యాక్టరీని ప్రభుత్వ రంగంలోనే నిలబెట్టుకోవడానికి రెండు సంవత్స రాలుగా విశాఖ స్టీల్ కార్మికులు, నిర్వాసితులు, రాష్ట్రంలో అన్ని తరగతులు విభాగాల ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఉద్యమాలు పోరాటాలు చేస్తున్నారని, అయినా కేంద్ర ప్రభుత్వం దున్నపోతు మీద వాన కురిసినట్టు వ్యవహరిస్తుందని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి విశాఖ ఉక్కు ను ప్రైవేటు కారం కాకుండా ప్రభుత్వంలోనే నడిపేందుకు చొరవ చూపాలని ఆయన అన్నారు. ఏకపక్ష నియంతృత్వ పోకడతో, కార్పొరేట్ కంపెనీలైన పోస్కో, అదానీ, అంబానీలకు లాభాలు చేకూర్చుదానికి ప్రజల ఆస్తులను తెగ నమ్మే చర్యలకు చరమగీతం పాడటానికి జనవరి 30వ తేదీన విశాఖలో లక్షల మందితో "కార్మిక మహా గర్జన" జరగను న్నదని, ఈ ఉద్యమానికి బాసటగా నిలిచి బిజెపి ప్రభుత్వం పై రణభేరి మోగించడానికి ఈనెల 23, 24 తేదీల్లో దీక్షలు జరిపి, 25వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేస్తామని, జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఎదుట జరిగే పెద్ద ఎత్తున నిరసన ధర్నాలకు ఏఐటీయూసీ, సిపిఐ, కార్మికులు, ఇతర ప్రజా సంఘాలు, రాజకీయ పక్షాలు, పాల్గొని మద్దతు తెలియజేయాలని తెలియజేశారు ఈ దీక్షకు టిడిపి పట్టణ అధ్యక్షులు ఆకుతోట రమేశ్ మేదా సాయి, పెంచలయ్య సిపిఎం సిఐటియు పద్మనాభం పిడిఎస్ యు లోకేష్ ఏడి పిఎస్ అధ్యక్షుడు యరబోతు సుబ్రహ్మణ్యం ఇతర ప్రజా సంఘాలు దీక్షకు మద్దతు తెలియజేశాయి ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.పార్థసారథి ప్రభాకర్ చిన్ని రాజు శశి కుమార్ ఆనందు రమణయ్య కాలేశా చెంచమ్మ ప్రభుదాస్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలకు లిటిల్ ఏంజెల్స్ విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - గూడూరు : జనవరి 19 నుండి 23వ తేదీ వరకు గూడూరు పట్టణంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్లూరు ఆదిశేషారెడ్డి స్టేడియంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో లిటిల్ ఏంజెల్స్ విద్యార్థులు సెమీ ఫైనల్స్ లో చెన్నూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల జట్టుపై 45 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించి ఫైనల్స్ కు చేరుకున్నారు. ఫైనల్స్ లో లిటిల్ ఏంజెల్స్ విద్యార్థులు, శ్రీ చైతన్య విద్యార్థులు తలపడగా లిటిల్ ఏంజెల్స్ విద్యార్థులు 75 పరుగుల తేడాతో విజయ ఢంకా మోగించారు. దీంతో ఎల్ఏపీ జట్టు క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సోమవారం ఆ స్కూల్ ఆవరణంలో క్రీడాకారులను కరెస్పాండెంట్ బి. శ్రీకాంత్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెమీఫైనల్స్, ఫైనల్స్ లో పి.హర్షిత్ అనే విద్యార్థి 53, 50 పరుగులు సాధించగా బి.ఏకాక్షర్ అనే విద్యార్థి సెమీఫైనల్స్ లో 50 పరుగులను సాధించి కె.హరీష్ గోవింద్ అనే విద్యార్థి తొమ్మిది వికెట్లు తీసి జట్టు విజయానికి దోహదపడం సంతోషదాయకమన్నారు. విద్యతోపాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నందు వలన తమ స్కూల్ విద్యార్థులు జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారన్నారు. ఈ విజయం వలన ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ తరపున జరగబోయే జిల్లా స్థాయి క్రికెట్ పోటీలలో లిటిల్ ఏంజెల్స్ విద్యార్థులు పాల్గొననున్నారని తెలిపారు.

సామాజిక మాధ్యమాలను సద్వినియోగం చేసుకోవాలి

విద్యార్థులకు ఐఐపీఎం ఛైర్మెన్ సూచన - ఆహుతులను ఆకట్టుకున్న వందేమాతరం శ్రీనివాస్ గీతాలు

ఆదిశంకరలో ఘనంగా ఫ్రెషర్స్ డే

విశాలాంధ్ర - గూడూరు : విద్యార్థులు సామాజిక మాధ్యమాలైన యూ ట్యూబ్ ఛానెళ్లను సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా ఎదగాలని ఐఐపీఎం ఛైర్మన్ అరిందమ్ చౌదరి అన్నారు. సోమవారం గూడూరు సమీపంలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల ఫ్రెషర్స్ డే సంబరాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో బీటెక్ విద్యార్థులు నెగ్గుకు రావాలంటే నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. యూ ట్యూబ్ ద్వారా విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాల ఛైర్మన్ డాక్టర్. వంకి పెంచలయ్య మాట్లాడుతూ ఆదిశంకర విద్యా సంస్థలు స్థాపించిన నాటి నుండి ఒక నూతన ఒరవడిని సెమినార్స్, ప్లేస్ మెంట్స్, ఇంటర్నిషిప్స్, యోగా ఏ కార్యక్రమం చేపట్టినా ఒక భిన్నమైన విద్యను అందిస్తూ ప్రతిభగల విద్యార్థులుగా తీర్చిదిద్ది సమాజానికి అందిస్తున్నామని తెలిపారు. ప్రముఖ జర్నలిస్ట్ శ్రీ పాదం యాదగిరి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు నైతిక విలువలు పెంపొందించుకోవాలన్నారు. పూర్వీకులు మనకు అందించిన సంస్కృతి, సాంప్రదాయాలను పెంపొందించు కోవాలని సూచించారు. ప్రముఖ కవి గోరేటి వెంకన్న పల్లె కన్నీరు పెట్టింది అనే పాటతో చేతి వృత్తులు బహుళ జాతి కంపెనీల వలన ఏవిధంగా అంతమైపోతున్నాయనే విషయాన్ని చక్కగా పాడి వినిపించారు. పెట్టుబడి దారి వ్యవస్థ, విషయాన్ని ఆయన పాట రూపంలో ప్రదర్శించారు. వందేమాతరం శ్రీనివాస్ తన మధురమైన పాటలతో విద్యార్థులను ఉర్రూతలూగించారు. ఆది శంకర విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ మోహన్ మాట్లాడుతూ ఆదిశంకర విద్యా సంస్థలు అంచెలంచెలుగా ఎన్నో మైలు రాళ్ళను చేధించుకుని అటానమస్ విద్యాసంస్థలుగా గుర్తింపు పొందామన్నారు. డీమ్డ్ యూనివర్సిటి వైపు అడుగులు వేస్తున్నామన్నారు. వారం రోజుల పాటు ఆదిశంకర విద్యాసంస్థల్లో ఫ్రెషర్స్ వీక్ ఆటలు, పాటలు, నృత్య ప్రదర్శనల పోటీని నిర్వహిస్తామని ప్రకటించారు. చివరిగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విజేతలకు బహుమతులను అతిధుల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధిపతులు హరినాథ్, సిహెచ్ సురేష్ ల పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, వివిధ విభాగాల అధిపతులు, ఏఓ జె. రామయ్య తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నేత మృతికి యువనేత చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నివాళులు

విశాలాంధ్ర -చంద్రగిరి : చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ కోనంగివారి పల్లికి చెందిన వైసీపీ నేత మల్లికార్జున (44) రహదారి ప్రమాదంలో మృతి చెందాడు. ఆ విషయం తెలుసుకున్న యువనేత, తిరుపతి రూరల్ మండల పరిషత్ అధ్యక్షులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సోమవారం గ్రామానికి చేరుకున్నారు. మల్లికార్జున భౌతిక కాయానికి పూల మాల వేసి అంజలి ఘటించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగంలో చురుగ్గా పనిచేసే మల్లికార్జున మరణం తీరని లోటుగా భావిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఆ కుటుంబ సభ్యులకు ఏ కష్టం వచ్చినా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్రెడ్డికుటుంబంతోడుగా నిలుస్తుందన్నారు. మల్లికార్జున మృత దేహానికి నివాళులు అర్పించిన వారిలో చంద్రగిరి ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి,వైఎస్‌యంపిపివెంకటరత్నంపార్టీ నేతలు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మస్తాన్,అగరాల దేవారెడ్డి కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి,పానేటి చెంగల్రాయులు, కసా గోపాల్, నాగభూషణం,వరలక్ష్మీ, నాగేశ్వరరావు, ప్రవీణ్, ప్రసాద్ లతో పాటు స్థానిక పార్టీ నేతలు వున్నారు.

ఘనంగా నేతాజీ జయంతి

విశాలాంధ్ర-తొట్టంబేడు: స్వాతంత్ర్య సమర యోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు సోమవారం తొట్టంబేడు మండలం పెన్నలపాడు ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కయ్యూరు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల దశ నుంచి మనం స్వాతంత్ర పోరాట నాయకులు గురించి వారి జయంతి సందర్భంగా తెలియచేయాలన్నారు. ఆజాద్ హింద్ ఫౌజ్ ని ఏర్పాటు చేసి ఆంగ్లేయులను ఎదిరించి నిలిచిన ధీశాలి సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. వారి స్ఫూర్తితో భారతీయులందరూ దేశ సమగ్రతకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-తొట్టంబేడు: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి కోరారు. తొట్టంబేడు మండలం పిల్లమేడు, దయనేడు, మామిడిగుంట గ్రామాల్లో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ గ్రామాల్లో ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బియ్యపు మధు మాట్లాడుతూ... కుల, మత, రాజకీయాలకు అతీ తంగా ముఖ్యమంత్రి జగన్ ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. నవరత్నాలు పేదల జీవితంలో వెలుగు నింపుతున్నాయని చెప్పారు. జగన్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ ప్రతి పక్షాలు విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ సంక్షేమ పథకాలు అలాగే కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగన్ ను ముఖ్యమంత్రిని చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఇక అర్హత ఉండి పథకాలు అందని లబ్ధిదారులకు వెంటనే ఆ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చంద్రయ్య నాయుడు, మునిరత్నం, భాస్కర్, సర్పంచ్ మణి, ఎంపీటీసీ గురుమూర్తి, జగదీష్, ధనంజయ, రవి, రుద్రయ్య, నాగరాజు, గంగయ్య, రాఘవయ్య, ఆనంద్, లోకేష్, శివానంద, భాస్కర్, రమణ, సుబ్రమణ్యం, గురవయ్య, అంజూరు రఘు రామయ్య, యుగంధర్, మణి, ప్రసాద్, భక్తవత్సలం, గంగాధరం, రాజేంద్ర, రమేష్, తహసీల్దారు సుధీర్ రెడ్డి, ఎంపీడీవో తరుణాక్షరెడ్డి, మండలాధికారులు, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా శ్యాంప్రసాద్ రెడ్డిని గెలిపించండి : బియ్యపు పవిత్రారెడ్డి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: తూర్పు రాయలసీమ పట్టభద్రుల శాసనమండలికి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్యాంప్రసాద్ రెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ నాయకురాలు బియ్యపు పవిత్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని సరస్వతీ ఆడిటోరియంలో సోమవారం ప్రైవేటు పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి శ్యాంప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్యాం బియ్యపు పవిత్రారెడ్డి మాట్లాడుతూ... వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాం ప్రసాద్ రెడ్డి గారిని శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని పట్టభద్రులు అత్యధిక మెజారిటీతో గెలుపొందించాలని కోరారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా శ్యాం ప్రసాద్ రెడ్డిని గెలిపిస్తే శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఎంపీ గురుమూర్తి, ఉపాధ్యాయుల సంక్షేమాల కోసం, ఉపాధ్యాయుల పథకాల కోసం కృషి చేస్తారన్నారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం పడుతున్న సమస్యలపై ప్రభుత్వంతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ ప్రైవేటు పాఠశాలల కరెస్పాండెట్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పెళ్లకూరు : మండలంలోని కొత్తూరు పార్టీ కార్యాలయంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువత అధ్యక్షుడు మోహన్ నాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం మరియు చాక్లెట్లు పంచడం జరిగింది.. ముఖ్య అతిథులుగా నెలవల సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నారా లోకేష్ వంద రూపాయలు బీమా కట్టించి ఇన్సూరెన్స్ వచ్చే విధంగా చేసిన గొప్ప వ్యక్తి నారా లోకేష్ అని తెలియజేశారు. దేశంలో బడుగు బలహీన వర్గాలకు ఇన్సూరెన్స్ ఏ పార్టీ అయినా ఇచ్చిన దాకలే లేవు లేవని తెలియజేశారు. కార్యకర్తల సంక్షేమే సమాజం సంక్షేమాన్ని తెలియజేశారు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వాయిస్ స్వేచ్ఛ మరియు ప్రసంగా చేపట్టే కార్యక్రమాలు ఆ రోజు రాజ్యాంగంలో నిర్మించబడినవి కాబట్టి వాటిని కూడా బంగపర్చాలని వైయస్సార్ ప్రభుత్వం చూస్తుందని నెలవ ల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, ఒట్టి కొండల శేఖర్ నాయుడు, మోహన్ నాయుడు, మురళి నాయుడు, కేవీ నాయుడు, ప్రసాద్ నాయుడు, సుబ్రహ్మణ్యం రెడ్డి, రాధా నాయుడు, హరి నాయుడు, వేలూరు రమణయ్య, బాలరాజు, యుగంధర్, పరశురాం, డీ.సుబ్రహ్మణ్యం, గంగా బత్తిన రామకృష్ణపాల్గొనడం జరిగింది.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర-తొట్టంబేడు: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు 40వ జన్మదిన వేడుకలు తొట్టంబేడు మండలం ఇలగనూరులో సోమవారం ఆ పార్టీ మండల అధ్యక్షులు గాలి మురళీనాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల సమక్షంలో మహిళలు హైమావతి, రమాదేవి చేతుల మీదుగా కేక్ ని కట్ చేసి లోకేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గాలి మురళి నాయుడు మాట్లా డుతూ... తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మనవడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయులు నారా లోకేష్ విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగం చేస్తూ, ఉద్యోగానికి రాజీనామా చేసి తమ తాత, తండ్రి లాగా ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో రాజకీయాలలో అడుగుపెట్టారన్నారు. ఐటీ శాఖ మాత్యులు గా ఉన్న సమయంలో ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మించాలని ఆశయంతో కొన్ని వేల కిలోమీటర్లు వేసి అభివృద్ధి చేశారన్నారు. నారా లోకేష్ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిని, ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు యువగళం పేరుతో పాదయాత్రను చేపట్టాలని నిర్ణయించారన్నారు. ప్రజాయాత్ర చేపడితే ప్రజల నుంచి మంచి స్పందన లోకేష్ బాబుకు వస్తుందనే ఉద్దేశ్యంతో అడ్డుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. పాదయాత్ర అడ్డుకోవడానికి చీకటి జీవో నెంబరు:1ని అడ్డు పెట్టుకుని ఆపాలని చూస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో చాలా హుందాగా వ్యవహరించారని, లేకుంటే జగన్మోహన్ రెడ్డి పాద యాత్ర జరిగి ఉండేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్ నాయుడు, శంకర్ నాయుడు, ఎస్సీ సెల్ నాయకులు మాజీ సర్పంచులు భాస్కరయ్య, పెంచలయ్య, మణిరత్నం, వెంకటసుబ్బయ్య, బీసీ సెల్ నాయకులు బాలసుబ్రమణ్యం, భాస్కర్, తెలుగు యువత అధ్యక్షులు పవన్ నాయుడు, భరత్, జగదీష్, నితీష్, నాయకులు ప్రభాకర్ నాయుడు, రామానాయుడు, ప్రభాకర్, చెంచయ్య, సుబ్రహ్మణ్యం, సురేష్, కుప్పయ్య, గురవయ్య, రత్నయ్య, సునీల్, సురేష్, శ్రీధర్ నాయుడు, వంశీకృష్ణ, రామచంద్ర నాయుడు, సుశేఖర్ నాయుడు, ఫాల్గుణ, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులను అమ్మితే కఠిన చర్యలు తప్పవు: కమీషనర్

విశాలాంధ్ర - నాయుడుపేట: నాయుడుపేట మున్సిపాలిటీపరిధిలో జనవరి 26వ తారీకు నుంచి నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులను అమ్మితే కఠిన చర్యలు తప్పవని సోమవారం విడుదల చేసిన పత్రికాప్రకటనలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. రేపటిలోగా నిషేధిత ప్లాస్టిక్ ఉత్ప త్తులతో పాటు ఫ్లెక్సీలను కూడా అన్ని రాజకీయ పార్టీలు తొలగించాలని ఆయన కోరారు.ఇప్పటికే పలుమార్లు హెచ్చరికలు జారీ చేసి ఉన్నా మని, రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా జనవరి 26వ తారీకు నుంచి ఈఉత్పత్తులను నిషేధించిందని ఆయన తెలిపారు. చట్టం అధిక్రమిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

వైకాపా నాయకున్ని పరామర్శించిన మండల అధ్యక్షురాలు ధనలక్ష్మి

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట మండలపరిధిలో పుదురు గ్రామంకు చెందిన వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గురుమూర్తిని ఆయన నివాసంవద్ద సోమవారం మండల అధ్యక్షరాలు కురుగొండ ధనలక్ష్మి పార్టీ నాయకులతోకలిసి పరామర్శించారు ఇటీవల బైకు ప్రమాదంలో తన కుడికాలు విరిగి, చికిత్స అనంతరం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గురుమూర్తి వంటి యువనాయకులు పార్టీకి అవసరం ఉందని తెలిపారు రోడ్డు ప్రమాదాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. ఆమెవెంట పార్టీ నాయకులు కిషోర్, పుదురు గ్రామనాయకులు ఉన్నారు.

నివాస స్థలాల వద్ద మద్యం దుకాణాన్ని తొలగించండి

విశాలాంధ్ర - రేణిగుంట : నివాస స్థలాల వద్ద మద్యం దుకాణాన్ని తొలగించి స్థానికులను మద్యం ప్రియుల వికృత చేష్టల నుండి కాపాడాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. రేణిగుంట లోని పాంచాలి నగర్ 4 వ వీధి ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని తొలగించాలని స్థానికులు ఎ. ఐ. టి.యు. సి. నాయకులు కార్తిక్, మురళి ఆధ్వర్యంలో సోమవారం రేణిగుంట డి.ఎస్.పి. రామ చంద్ర, రేణిగుంట అర్బన్ సి.ఐ. సుబ్బారెడ్డి లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు మాట్లాడుతూ గత నెలరోజులకు ముందు స్థానికంగా మద్యం దుకాణం ఏర్పాటు చేసారన్నారు. మా వీధి చివరలో మద్యం సేవించు వారు మా ఇళ్ల ప్రక్కన కూర్చొని గుంపులు గుంపులుగా కూర్చొని మద్యం సేవిస్తూ అసభ్య పద జాలాలతో నిత్యము మాకు ఇబ్బంది కలిగిస్తున్నారన్నారు. తాగు బోతులు మైకంలో వస్తువులను దొంగిలించి తీసుకు వెళ్తున్నారన్నారు. ఆటో లలో సినిమా పాటలు పెద్ద శబ్దాలతో పెట్టుకుని విద్యార్థులు చదువు కోవడానికి చాలా ఇబ్బందిగా ఉందని తెలిపారు. చర్చ్ జరుగు సమయంలో పెద్ద శబ్దాలతో పాటలు పెట్టుకుంటూ చర్చ్ ను సక్రమంగా జరగనీయకుండా బాగా ఇబ్బందికి పెడుతున్నారన్నారు. ఈ దారి నుండి వెళ్ళే స్త్రీలకు, చిన్న పిల్లలకు, కర్మాగారమునకు వెళ్ళే స్త్రీలను అసభ్యంగా మాట్లాడుతూ తీవ్ర ఇబ్బందులకు కల్గిస్తున్నారన్నారు. కావున మద్యం షాపును ఇక్కడ నుండి తొలగించి మమ్మల్ని మా పిల్లల్ని కాపాడాలని స్థానికులు సంబంధిత అధికారులను కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఉష, పార్థ, మౌనిక, జబ్బార్, డేనియల్ ఆంటోని, కుమార్, సుధాకర్, దిలీప్, యేసు రత్నం, పద్మ, విజయ, మణి, జయంతి, గోపి, మురళి, ఎస్తేర్, సుబ్బమ్మ, చంద్ర శేఖర్, సంతోష్, ప్రమీల, పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రతా వారత్సవాల నేపథ్యంలో మోటార్ బైక్ ర్యాలీ

విశాలాంధ్ర -తిరుపతి : జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఎస్వీఆర్స్ కాలేజ్ నుండి బాలాజీ కాలనీ గాంధీ రోడ్డు నాలుగు కాళ్ళ మండపం మున్సిపల్ ఆఫీస్ వరకు బైక్ ర్యాలీ రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కొరకు మోటార్ బైక్ ర్యాలీని ట్రాఫిక్ పోలీసు వారు నిర్వహించారు.ప్రజలకు, వాహన చోదకులకు ట్రాఫిక్ నిబంధనలపై రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ ర్యాలీ ద్వారా అవగాహన కల్పించాలని ట్రాఫిక్ పోలీస్ వారి మరియు రోడ్డు రవాణా శాఖ వారి ముఖ్య ఉద్దేశం.తిరుపతి ట్రాఫిక్ పోలీసు విభాగము వారు మరియు తిరుపతి జిల్లా రోడ్ రవాణా శాఖ కలిసి సంయుక్తంగా "జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు-2023" పై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం ఎస్వీ ఆర్ట్స్ కాలేజ్ నుండి మున్సిపల్ ఆఫీసు వరకు మోటర్ బైక్ ర్యాలీని నిర్వహించారు.తిరుపతి నగరంలొ ఉన్న ప్రజలకు, టాక్సీలు ఆటో డ్రైవర్ల లకు, వాహనదారులకు ట్రాఫిక్ నియమ నిబంధనపై అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ. కె.సీతారామిరెడ్డి తిరుపతి జిల్లా రవాణా శాఖ అధికారి,సి.భాస్కర్ రెడ్డి తిరుపతి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస రావు, కుసుమ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్, తిరుపతి ట్రాఫిక్ ఎస్.ఐ లు, ట్రాఫిక్ సిబ్బంది మరియు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ సర్పంచుల అఖిలపక్ష సమావేశం

విశాలాంధ్ర - పెళ్లకూరు : మండలంలోని బంగారు పేట పంచాయతీ సర్పంచ్ గ్రామ సమస్యల అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరయ్యారు. సర్పంచులకి కేంద్ర ప్రభుత్వం పంపిన 7660 కోట్ల రూపాయలు ఏమైందని సర్పంచుల అఖిలపక్ష సమావేశ రౌండ్ టేబుల్ లో చర్చించడం జరిగింది. ఈ నిధులన్నీ సర్పంచ్ అకౌంట్లో పునర్ధార్ధనం చేయాలని సర్పంచ్ల గ్రామాల సమస్యలపై అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో చర్చించడం జరిగింది. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్య 14 15 ఫైనల్స్ అమౌంట్లను వెంటనే వారొక అకౌంట్ ఖాతాలలో జమ చేయాలని సర్పంచులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందమూడి శివకుమార్, దేవ రెడ్డి నాగేందర్ రెడ్డి , కల్వకోలు మునేష్ పాల్గొనడం జరిగింది.